RNI-TELTEL/2017/72695

21 జూలై 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :136

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఆరోగ్యశ్రీని కోమాలో పెట్టి అనారోగ్యశ్రీగా మార్చారు

- పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశారని విమర్శ
- తక్షణమే ఆరోగ్యశ్రీని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని డిమాండ్
- పెండింగ్ బకాయిలు 800 కోట్లు చెల్లించాలన్న షర్మిల



వివరాలు 2లో..

## రైతుబంధు పైసలు ఎప్పుడేస్తరు..?

### సీఎం కేసీఆర్ కు కోమటిరెడ్డి లెటర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): రైతుబంధు పూర్తిస్థాయిలో ఎప్పుడు ఇస్తారని ఎంపీ కోమటిరెడ్డి వెంక టరెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు ఆయన సీఎం కేసీఆర్ కు లేఖ రాశారు. 'మీ మా టలు కోటలు దాటుతాయి. పనులు గేటు కూడా దాటవు. దీనికి నిదర్శనమే రైతుబం ధు డబ్బుల జమ. ఈఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. కానీ,

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ దోపిడీ, కుట్రలను తిప్పి కొట్టాలె

హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దోపిడీని, కుట్రలను తిప్పి కొట్టాలంటూ పార్టీ శ్రేణులకు బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. భారీ వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి కూడా కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను రక్షించలేని బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే



వివరాలు 2లో..

## వారికి క్షమాపణలు చెప్పిన బ్రిటన్ ప్రధాని

గతంలో స్వలింగ సంపర్కులు సైన్యంలో చేరకుండా నిషేధించిన బ్రిటన్

వెటరన్ సైనికులపై వ్యవహరించిన తీరుకు క్షమాపణ చెప్పిన రుషి సునాక్

ఎల్జీబీటీలను నిషేధించడం ఘోర వైఫల్యమని వ్యాఖ్య

బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్ లో ప్రకటన



వివరాలు 2లో..

## దేశంలో అత్యంత సంపన్న ఎమ్మెల్యే డీకే శివకుమార్

- శివకుమార్ ఆస్తి విలువ రూ.1,413 కోట్లు
- అత్యంత పేద ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా
- ధారా ఆస్తి 1,700 రూపాయలు
- జాబితా వెల్లడించిన ఏడీఆర్

వివరాలు 2లో..



## బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైంది

## ఆట మీరే మొదలు పెట్టారు





- దమ్ముంటే 50 లక్షల ఇండ్లు కట్టాలి
- పేదలకు ఇండ్లు కట్టేందుకు డబ్బులు ఉండవా?
- 9 ఏండ్లలో ఒక్క రేషన్? కార్డు కూడా ఇవ్వలేదు
- రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ స్టేట్? ప్రెసిడెంట్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఫైర్?
- బాటసింగారం డబుల్ ఇండ్ల వద్దకు వెళ్లకుండా అడ్డుకోవడంపై కేసీఆర్‌పై మండిపాటు
- బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి

హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆం ఎస్‌పై యుద్ధం మొదలైందని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్? రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మొదలు పెట్టిన యుద్ధానికి తాము సిద్ధమన్నా రు. రెండు పడక గదుల ఇళ్ల పరిశీలనకు శంషాబాద్ నుంచి బాటసింగారం బయలుదేరిన కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ఆపై అదుపులోకి తీసుకొని నగరంలోని వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ.. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయం వద్ద విడిచిపెట్టారు. అనంతరం అక్కడ కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రెండు పడక గదుల ఇళ్ల గురించి తెలుసుకోవడానికి వెళ్లే హక్కు కూడా కేంద్ర మంత్రిగా తనకు లేదా? అని ప్రశ్నించారు. ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో.. ఇవాళ తనతో పోలీసులు అలా వ్యవహరించారని

వివరాలు 2లో..

## మైనార్టీలకు రూ.లక్ష సాయం

### బ్యాంకులతో సంబంధం లేకుండానే లబ్ధిదారులకు ఇస్తామని ప్రకటన

### రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులిస్తామని వెల్లడి




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలోని మైనార్టీలకు మంత్రి హరీశ్‌రావు శుభవార్త చెప్పారు. రాష్ట్రంలోని పేద మైనార్టీలకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తుందని ప్రకటించారు. బ్యాంకులతో సంబంధం లేకుండానే ఈ ఆర్థిక సాయం చేస్తామని ఆయన వెల్లడించారు. పలు మైనార్టీ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమితులైన వారిని మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. మైనార్టీలకు ఆర్థిక సాయంపై ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్‌పై కేసు నమోదు, విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు

- వాలంటీర్లపై జనసేనాని వ్యాఖ్యల దుమారం
- పవన్ కల్యాణ్ విచారణకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు అధికారుల వెల్లడి
- ఐసీపీ 199/4 ప్రకారం కేసు నమోదుకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

వివరాలు 2లో..



## లోక్ సభలో వాయిదా తీర్మానం ఇచ్చిన బీఆర్ఎస్

- నిన్న ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు
- లోక్ సభ సెక్రటరీ జనరల్ కు వాయిదా తీర్మానం ఇచ్చిన నామా నాగేశ్వరరావు
- మణిపూర్ హింసాకాండపై మోదీ ప్రకటన చేయాలని బీఆర్ఎస్ డిమాండ్

వివరాలు 2లో..




## బంగాళాఖాతంలో అల్పపీడనం...

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు


- వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరాన్ని ఆనుకుని అల్పపీడనం
- పశ్చిమ వాయవ్య దిశగా పయనం
- స్థిరంగా కొనసాగుతున్న రుతుపవన ద్రోణి
- ఏపీలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు
- తెలంగాణలో నేడు అత్యంత భారీ వర్షం
- తెలంగాణలో ఈ నెల 21 నుంచి 24 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు

వివరాలు 2లో..



## మణిపూర్ మహిళల నగ్నంగా ఊరేగింపు..

### మణిపూర్ మహిళల ఊరేగింపు.. భారతీయులు అందరికీ సిగ్గుచేటు: మోదీ



- దేశ వ్యాప్తంగా కలకలం రేపిన మహిళల నగ్న ఊరేగింపు వీడియో
- వీడియో ఆధారంగా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు
- దారుణానికి ఒడిగట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదన్న మోదీ
- మహిళలపై వేధింపులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్న ప్రధాని
- మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ఆవేదన
- క్షమించరాని నేరం, నిందితులను వదలబోమని స్పష్టత
- పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ కు ఫిర్యాదు....

న్యాయవాదులను,న్యాయవ్యవస్థను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పీసీసీ రేవంత్ రెడ్డి..

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ కు క్షమాపణ చెప్పకపోతే మరో ఉద్యమం...

నాంపల్లి క్రిమినల్ కోర్ట్ న్యాయవాదుల డిమాండ్....

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన శ్రీ రంగారావుని అవమానించడం బాధాకరం: న్యాయవాది జక్కుల లక్ష్మణ్



హైదరాబాద్, జులై 20,(శుభ తెలంగాణ)వివరాల్లోకి వెళితే వారం క్రితం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ లో న్యాయవాదుల మనోభావాలు దెబ్బ తినేలా సీనియర్ న్యాయవాది గతంలో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టుల బార్ అసోషియేషన్ కు ప్రధాన కార్యదర్శి గా మరియు అధ్యక్షుడిగా పనిచేసిన మరియు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో న్యాయవాదులకు న్యాయకత్వం వహించి, మిలియన్ మార్చ్ లో అరెస్టు కాబడి జైలు జీవితాన్ని గడిపిన ఉద్యమకారున్ని అన్ని అర్హతలున్న వ్యక్తి ని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ గా నియమిస్తే మా సహచర న్యాయవాది అయిన తన్నీరు శ్రీరంగారావును ఉద్దేశించి "చెట్టు కింది ప్లీడరు,గుమస్తా,వాడు,వీడు అని" మాట్లాడడం మొత్తం న్యాయవాదులను కించపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం తెలంగాణ హైకోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ అభినందన్ కుమార్ శావలి ని కలిసి రిప్రజెంటేటిన్ ఇవ్వడం జరిగింది.చీఫ్ జస్టిస్ ని కలిసిన వారిలో న్యాయవాదులు పులిగారి గోవర్ధన్ రెడ్డి,లాలారామన్న,జక్కుల లక్ష్మణ్, అజయ్, శివరాజ్,పి.శివ కుమార్ దాస్,ఎన్. పాండయ్య ,రాజు మరియు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైంది

# ఆట మీరే మొదలు పెట్టారు

- మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను ప్రగతి భవన్‌లో కూర్చొని అణిచివేస్తారా? అని దుయ్యబట్టారు.

" తెలంగాణలో పేద ప్రజలకు న్యాయం జరగడం లేదు. రెండు పడక గదుల ఇళ్లూ వారికి ఇవ్వడం లేదు. భారాసపై మా ఉద్యమం ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభించలేదు. బాటసింగారంలో మధ్యలోనే వదిలేసిన ఇళ్లను చూద్దామని బయలుదేరాం. శంషాబాద్ విమానాశ్రయం వద్ద నన్ను అడ్డుకున్నారు. పలువురు నేతలనూ అరెస్ట్ చేశారు. ఇవాళ ధర్నా, ఆందోళన కాదని చెప్పినా.. పోలీసులు మా పట్ల నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. బడుగు బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలుసుకోవడానికి వెళ్తే ఇలా వ్యవహరిస్తారా?

తండ్రిని అడ్డం పెట్టుకొని మాకు పదవులు రాలేదు ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో.. నాతో అలా వ్యవహరించారు. పోలీస్ కమిషనర్, డీసీపీలు కలిసి అమానుషంగా ప్రవర్తించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో ప్రజలు తమ నీడను తామే చూసుకొని భయపడాల్సి వస్తోంది. ఇచ్చిన హామీల్లో సీఎం కేసీఆర్ ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ప్రజల ఆవేదన, ఆక్రోశం.. భాజపా నేతల అరెస్టులతో తగ్గదు. ఈరోజు యుద్ధం మొదలైంది. కల్వకుంట్ల కుటుంబం, భారాసతో యుద్ధానికి మేం సిద్ధం. ప్రజల సమస్యల తరఫున ఈ యుద్ధం కొనసాగిస్తాం. మా రాజకీయ జీవితమే పోరాటాలతో ప్రారంభమైంది. ఎన్నో సార్లు జైలుకు వెళ్లాం. తండ్రిని అడ్డం పెట్టుకొని మాకు పదవులు రాలేదు. భారాస పాపాలు పండాయి. తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులు ఇవాళ్టి పరిణామాలపై ఆలోచించాలి" అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ కు దమ్ముంటే తెలంగాణలో 50 లక్షల ఇండ్లు కట్టాలని సవాల్ విసిరారు. 50 లక్షల ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం వాటా తెచ్చే బాధ్యత తనదేనన్నా రు. బీఆర్ఎస్ ను గద్దెదించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఖరీదైన ఇళ్లు కట్టుకోవడానికి, విమానాలు కొనడానికి కేసీఆర్ కు డబ్బులుంటాయి కానీ పేద ప్రజలకు ఇళ్లు కట్టడానికి డబ్బులుండవని ప్రశ్నించారు. పేదల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నా రు. అరకొరగా కట్టిన ఇండ్లు కూడా 9 ఏళ్లుగా ఎవరికి ఇవ్వ లేదన్నా రు. తొమ్మిది సంవత్సరాలైనా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని, చేతకాని ప్రభుత్వం అంటూ విమర్శించారు. కేసీఆర్ అభద్రతాభావంతో ఉన్నారు కాబట్టే బీజేపీ నేతలను అరెస్ట్ చేశారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

నన్ను చంపేయండి..నేను ఇంటికి మాత్రం వెళ్ళను అంతకు ముందు ఆయన ఢిల్లీ నుంచి శంషాబాద్ఎయిర్?పోర్ట్?కు చేరుకోగానే.. పోలీసులు బాటసింగారంలోని డబుల్? ఇండ్లను పరిశీలించేందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. కాగా భారీ వర్షంలోనూ కేంద్ర మంత్రి కిషన్? రెడ్డి శంషాబాద్? ఔటర్ రింగ్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన బాట సింగారం వెళ్లి తీరుతా. నేనేమైనా క్రిమినల్ నా? కేంద్ర మంత్రిని అడ్డుకుంటారా? పోలీసు వెహికిల్ అడ్డుపెట్టి ఆపుతారా? నిజాం కన్నా అధ్వానమైన పాలన ఇక్కడ ఉంది' అని మండ్డిపడ్డారు. 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఓ కేంద్ర కేబినెట్ మంత్రిని ప్రజాసమస్యలను పరిశీలించేందుకు వెళ్తుండగా అక్రమంగా అరెస్టు చేశారని, పార్లమెంటు స్పీకర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. కేసీఆర్ తొత్తుల్లాగా కాకుండా ప్రజాసేవకుల్లా పోలీసులు వ్యవహరించాలన్నారు. కేంద్రమంత్రి కాన్వాయ్ కు డీసీఎంను అడ్డంపెట్టి ఆపేంత అవసరం ఏమొచ్చింది? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దౌర్జన్య పాలన నడుస్తోందన్నారు. కల్వకుంట్ల కుటుంబం జైలులో గదులు రెడీ చేసుకోవాలని హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు ఏర్పడ్డాయని కిషన్ రెడ్డి విమర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రఘునందన్ రావులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## బీఆర్ఎస్ దోపిడీ, కుట్రలను తిప్పి కొట్టాలె

- మొదటి పేజి తరువాయి

గద్దె దిగాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ కామెంట్స్ చేశారు. మంత్రి కేటీఆర్ కొడుకు రూ.40 లక్షల ప్యాకెట్ మనీ వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను బాగు చేశారని, పేద ప్రజలు తమ కొడుకులకు నాలుగు రూపాయలు కూడా ఇచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.8 వేల కోట్లు ఖర్చు చేసినా 10 శాతం పాఠశాలలను కూడా బాగు చేయలేదన్నారు. 20 వేల టీచర్ల ఉద్యోగాలు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఇన్నాళ్లు టెట్ పరీక్ష నిర్వహించని రాష్ట్ర ప్రభుత్వం రెండు, మూడు నెలల్లో నిర్వహిస్తామని చెప్పడంలో ఉన్న మర్మం ఏంటని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతుబంధు పైసలు ఎప్పుడేస్తరు..?

- మొదటి పేజి తరువాయి

రైతుబంధు మాత్రం పూర్తిస్థాయిలో అందలేదు. బ్యాంకు అకౌంట్ లో డబ్బులు ఎప్పుడు పడతాయి? మెసేజ్ వచ్చి సెల్ ఫోన్ ఎప్పుడు మోగుతుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు' అని వెంకట్?రెడ్డి వాపోయారు.

గప్పాలు కొట్టుడు కాదు 'ఈఏడాది రైతుబంధు కింద దాదాపు 70 లక్షల మంది అర్హులుగా ఉన్నారు. మొత్తం రూ.7,720.29 కోట్ల నిధులు అవసరమని అంచనా. మరి, అందరికీ ఎప్పుడు జమచేస్తారు. రైతు ప్రభుత్వం అని గప్పాలు కొట్టుకోవడం కాదు. రైతు బంధుపూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారో చెప్పండి. రైతుబంధు పేరుతో ప్రభుత్వం ఒకవైపు డబ్బులు వేస్తూనే.. మరోవైపు బ్యాంకులలో రుణాలు చెల్లించాలనే కారణంతో రైతుల ఖాతాలను హోల్డ్ లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయలేదు. దీంతో బ్యాంకుల్లో వడ్డీలు పెరిగి అన్నదాతల అప్పులు రెట్టింపయ్యాయి. మిగిలిన రైతులకు కూడా రైతుబంధు నగదును వెంటనే జమ చేయాలి. లేదంటే రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం' అని కోమటిరెడ్డి వార్నింగ్?ఇచ్చారు.

## మైనార్టీలకు రూ.లక్ష సాయం

- మొదటి పేజి తరువాయి

మైనార్టీలకు సాయం అందించే కార్యక్రమంపై రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని వెల్లడించారు. "మైనార్టీలను సీఎం కేసీఆర్ ఎంతో గౌరవిస్తారు. రెండు పర్యాయాలు మహమూద్ అలీని మంత్రిగా చేశారు. హిందూవులకు కల్యాణలక్ష్మి అమలు చేసినట్లు.. మైనార్టీల కోసం షాదీ ముబారక్ అమలు చేస్తున్నారు" అని వివరించారు.

## వర్షాల ఎఫెక్ట్.. పరీక్షలు వాయిదా వేసిన ఓయూ

**హైదరాబాద్ :** హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు, శుక్ర వారాలు రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల గేట్లు తెరుచుకోవు. దీంతో గురు, శుక్ర వారాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ప్రకటించింది. ఈ పరీక్షలను తిరిగి ఎప్పుడు నిర్వహించాలనే విషయాన్ని త్వరలో తెలియజేస్తామని అధికారులు వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ అధికారులు తెలిపారు. వాయిదా వేసిన పరీక్షలకు సంబంధించి రీషెడ్యూల్‌ను త్వరలో ఓయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

## లోక్ సభలో వాయిదా తీర్మానం ఇచ్చిన బీఆర్ఎస్

**హైదరాబాద్ :**పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఇటీవల మరణించిన పార్లమెంటు సభ్యులకు నివాళి అర్పించిన తర్వాత ఇరు సభలు మధ్నాహ్ననికి వాయిదా పడ్డాయి. మరోవైపు మణిపూర్ అల్లర్లపై లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానాన్ని ఇచ్చింది. లోక్ సభ సెక్రటరీ జనరల్ కు బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు ఈ తీర్మానాన్ని ఇచ్చారు. మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని తీర్మానంలో బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. మరోవైపు మణిపూర్ హింసపై ట్విట్టర్ ద్వారా కేటీఆర్ స్పందిస్తూ... మణిపూర్ హింస అంశాన్ని పార్లమెంటు ఉభయసభల్లో బీఆర్ఎస్ సభ్యులు లేవనెత్తుతారని చెప్పారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించాలని డిమాండ్ చేస్తారని అన్నారు. మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీని కోమాలో పెట్టి అనారోగ్యశ్రీగా మార్చారు

**హైదరాబాద్ :**ఆరోగ్యశ్రీ పథకం అమలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీరుపై వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు చేశారు. సంజీవనిలా పనికొచ్చే ఆరోగ్యశ్రీని కోమాలో పెట్టి అనారోగ్యశ్రీగా మార్చారని, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశారని ఆరోపించారు. 'మహానేత వైయస్ఆర్ తెచ్చిన పథకాలు అద్భుతమని, వాటి అమలులో పిచ్చి భేషజాలు లేవని, అసెంబ్లీ వేదికగా గొప్పలు చెప్పిన దొర గారు.. ఇన్నాళ్లు చెప్పిందొకటి చేసిందొకటి. పైకి కపట ప్రేమను నటిస్తూ లోపల కాలకూట విషాన్ని చిమ్మిండు. సంజీవనిలా పనికొచ్చే ఆరోగ్యశ్రీని కోమాలో పెట్టి అనారోగ్యశ్రీగా మార్చారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశారు. ఏటికేటా బిల్లులు చెల్లించక ఆరోగ్యశ్రీ పేరు చెప్తేనే కేసులు పట్టకుండా చేశారు. కంటికి పంటికి జబ్బు చేస్తే ఢిల్లీకి, కార్పొరేట్ దవాఖానకు పరుగులు పెట్టే దొర.. పేదోడికి దక్కాల్సిన కార్పొరేట్ వైద్యాన్ని కిల్ చేశాడు. ఉచిత వైద్యం అందించాల్సిన సర్కారీ దవాఖానలకే పథకాన్ని పరిమితం చేశాడు' అని షర్మిల ట్వీట్ చేశారు. ఎన్నికల సమీపించడంతోనే ఆరోగ్యశ్రీ ప్రీమియాన్ని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచారని విమర్శించారు. ఆసుపత్రులకు పెండింగ్ బకాయిలు 800 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆరోగ్యశ్రీని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## వారికి క్షమాపణలు చెప్పిన బ్రిటన్ ప్రధాని

బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్ లో ఇంగ్లాండ్ ప్రధాని రిషి సునాక్ సంచలన ప్రకటన చేశారు. తమ సైన్యానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన స్వలింగ సంపర్కులైన (ఎల్‌జీబీటీ) సైనికులకు బ్రిటీష్ ప్రభుత్వం తరపున క్షమాపణ తెలియజేశారు. స్వలింగ సంపర్కులను సైన్యంలోకి తీసుకోకుండా నిషేధించడం బ్రిటీష్ ప్రభుత్వం ఘోర వైఫల్యమని అన్నారు. "2000 సంవత్సరం వరకు మా సైన్యంలో పని చేసిన ఎల్‌జీబీటీ (లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్ జెండర్) వ్యక్తులపై నిషేధం బ్రిటిష్ భయంకరమైన వైఫల్యం. స్వలింగ సంపర్కులను సైన్యం నుంచి నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి జీవితాలపై, కుటుంబాలపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపిందో మేం అర్థం చేసుకున్నాం" అని చెప్పారు.నాడు వివక్షకు గురైన ఆనాటి వీరులందరికీ బ్రిటీష్ ప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నానని రిషి సునాక్ తెలిపారు. "మీరు కూడా మిగతా సైనికుల్లానే దేశం కోసం చేసిన త్యాగాలను, క్లిష్ట సమయాల్లో చూపిన ఆపార ధైర్య సాహసాలను తలచుకుని గర్వపడాలి" అని చెప్పారు. ఆయన ప్రకటన చేయగానే సభ్యులంతా హర్షాతిరేకాలు తెలిపారు. కాగా.. రిటైర్డ్ జడ్జి, ఎంపీ లార్డ్ టెరెన్స్ ఈథర్టన్ అధ్యక్షతన.. యూకే రక్షణ శాఖ, వెటరన్స్ అఫైర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటైన స్వతంత్ర సమీక్ష కమిటీ.. 1967-2000 మధ్య సాయుధ దళాల్లో స్వలింగ సంపర్కంపై నిషేధం కారణంగా ప్రభావితమైన వారి అనుభవాలను పరిశీలించింది. ఆయా వ్యక్తులపై 2000కి ముందు జరిపిన దర్యాప్తులు అనుచితమైనవని ఈ కమిటీ నిర్ధారించింది. ప్రభుత్వ నిర్ణయం కొంతమంది వెటరన్ సైనికులు, వారి కుటుంబాల జీవితాలపై దీర్ఘకాలిక, తీవ్రమైన ప్రభావాలను కలిగించిందని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలోనే రిషి సునాక్ క్షమాపణలు తెలిపారు.

## దేశంలో అత్యంత సంపన్న ఎమ్మెల్యే డీకే శివకుమార్

ప్రజాసేవ చేసేందుకు అత్యున్నత మార్గం ప్రజాస్వామ్యం-రాజకీయాలు. వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి రావడం కొత్తేమీ కాదు. వాళ్లలో కొందరు కోట్లకు పడగలెత్తినవారు ఉంటారు. కాగా, ప్రస్తుతం భారతదేశంలో అత్యంత ధనిక ఎమ్మెల్యే ఎవరో తెలుసా...? ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ విజయభేరి మోగించడంలో కీలకపాత్ర వహించిన డీకే శివకుమార్. డీకే శివకుమార్ కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ మాత్రమే కాదు రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి కూడా. ఆయన ఆస్తుల విలువ రూ.1,413 కోట్లు. అసోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ఈ మేరకు ఓ జాబితా వెల్లడించింది. అత్యంత సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో రెండోస్థానంలో కేహెచ్ పుట్టస్వామి గౌడ ఉన్నారు. ఈయన కూడా కర్ణాటక ఎమ్మెల్యేనే. పైగా స్వతంత్ర ఎమ్మెల్యే. పుట్టస్వామి ఆస్తుల విలువ రూ.1,267 కోట్లు. రూ.1,156 కోట్లు ఆస్తులతో మూడోస్థానంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రియా కృష్ణ ఉన్నారు. ప్రియా కృష్ణ సైతం కర్ణాటక ఎమ్మెల్యేనే. మైనింగ్ కింగ్ గాలి జనార్దన్ రెడ్డి ఏడీఆర్ జాబితాలో 23వ స్థానంలో ఉన్నారు. అయితే ఆయన కంటే ఆయన అర్ధాంగి అరుణ పేరిటే ఎక్కువ ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక, దేశంలో అందరికంటే పేద ఎమ్మెల్యే ఎవరంటే... పశ్చిమ బెంగాల్ కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా. ధారా ఆస్తి విలువ తెలిస్తే దిమ్మదిరిగిపోవడం ఖాయం... ఆయన పేరిట ఉన్న ఆస్తి కేవలం 1,700 రూపాయలు. ధారా కంటే కాస్త పైన ఒడిశా ఇండిపెండెంట్ ఎమ్మెల్యే మకరంద్ ముదులి ఉన్నారు. ఆయన ఆస్తి విలువ రూ.15,000 కాగా.... పంజాబ్ లో ఆప్ ఎమ్మెల్యే నరీందర్ పాల్ సింగ్ సావ్నా రూ.18,370తో పేద ఎమ్మెల్యేల్లో ఒకరిగా జాబితాలో చోటు దక్కించుకున్నారు. దేశంలోని 20 మంది సంపన్న ఎమ్మెల్యేల్లో 12 మంది కర్ణాటకకు చెందినవారే ఉండడం విశేషం. అంతేకాదు, కర్ణాటక ఎమ్మెల్యేల్లో 14 శాతం మంది రూ.100 కోట్లకు పైబడి ఆస్తి కలిగి ఉన్నవారేనట.

## పవన్ కల్యాణ్‌పై కేసు నమోదు, విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు

వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు గాను జనసేన అధినేత పవన్ కల్యాణ్ విచారణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు అధికారులు గురువారం తెలిపారు. ఈ మేరకు గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. వారాహి యాత్రలో భాగంగా జనసేనాని వాలంటీర్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై గత కొన్నిరోజులుగా అధికార పార్టీ నాయకులు, జనసేన మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అంతేకాదు, పవన్ వ్యాఖ్యలపై ప్రభుత్వం కోర్టుకు వెళ్లాలని నిర్ణయించినట్లుగా ఈ రోజు వార్తలు వచ్చాయి. తాజాగా, వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తల ఆధారంగా పవన్ పై కేసు నమోదుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జులై 9న పవన్ మాట్లాడుతూ... ఏపీలో 29వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని, వీరిలో కొంతమందిని మాత్రమే గుర్తించారని, మిగతా వారు ఏమయ్యారో తెలియదన్నారు. వాలంటీర్లు సేకరించిన సమాచారం సంఘవిద్రోహ శక్తుల చేతుల్లోకి వెళుతోందన్నారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఐసీపీ 199/4 ప్రకారం కేసు నమోదుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పవన్ పై పరువు నష్టం కేసులు పెట్టాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశిస్తూ గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయాల శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఇందులో భాగంగా ఈరోజు జనసేన పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం... తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

ఒడిశా తీర ప్రాంతాన్ని ఆనుకుని వాయవ్య బంగళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. రాగల రెండు మూడు రోజుల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా ఒడిశా తీరం వెంబడి నిదానంగా పయనించనుంది. అదే సమయంలో నైరుతి రుతుపవన ద్రోణి స్థిరంగా కొనసాగుతోందని ఐఎండీ వివరించింది. ఈ క్రమంలో, ఏపీకి భారీ వర్ష సూచన చేసింది. రాగల 5 రోజుల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, మిగతా చోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని వెల్లడించింది. ఇక, తెలంగాణలో నేడు అత్యంత భారీ వర్షం కురుస్తుందని, ఈ నెల 21 నుంచి 24 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది.

## మణిపూర్ మహిళల నగ్నంగా ఊరేగింపు..

మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఉదంతంపై దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. సాక్షాత్తు ప్రధాన మంత్రి మోదీ కూడా పార్లమెంటు సమావేశాలకు ముందు ఈ అంశంపై స్పందించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. మరోవైపు ఈ దారుణానికి పాల్పడిన వారిలో కీలక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. హీరాదాస్ (32)ని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. వీడియోలో గ్రీన్ కలర్ టీషర్ట్ ధరించి హీరాదాస్ కనిపిస్తున్నాడు. వీడియో ఆధారంగా అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మణిపూర్ లో కొంతకాలంగా జరుగుతున్న హింసపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారిగా స్పందించారు. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో గురువారం పార్లమెంట్ కు వచ్చిన ప్రధాని.. కేంద్ర మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియోపై మోదీ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం తెలిశాక తన హృదయం ఆవేదనతో నిండిపోయిందని చెప్పారు. ఈ అమానుష సంఘటన భారతీయులందరికీ సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలకు సంబంధించి.. ముఖ్యంగా మహిళల రక్షణకు సంబంధించి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలంటూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మోదీ సూచించారు. మణిపూర్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన మోదీ.. మహిళలపై వేధింపులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని వదలబోమని, చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూస్తామని స్పష్టం చేశారు.

## మహిళల నగ్న ఊరేగింపు ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడులకు గురిచేస్తున్న భయానక వీడియో ఘటనపై సుప్రీంకోర్టు గురువారం సుమోటోగా విచారణ చేపట్టింది. నేరస్తులపై చట్ట ప్రకారం తీసుకున్న చర్యలను కోర్టుకు తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. భారత అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా విచారణకు హాజరు కావాలని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సూచించారు. ఈ ఉదయం కోర్టు సమావేశమైనప్పుడు, ఏజీ, ఎస్జీ లను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాన న్యాయమూర్తి 'ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియోల గురించి తెలిసి మేం చాలా బాధపడ్డాం. దీనిపై తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాం. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. కలహాల ప్రాంతంలో లింగ హింసను ప్రేరేపించడానికి మహిళలను సాధనంగా ఉపయోగించడం తీవ్ర కలత కలిగిస్తోంది. ఇది అత్యంత ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘన' అని పేర్కొన్నారు. ఈ వీడియో మే 4వ తేదీ నాటిదని కోర్టుకు తెలుసన్న సీజేఐ దాని వల్ల తమ అభిప్రాయంలో ఎలాంటి తేడా ఉండదన్నారు. 'దీనిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి మేం కొంత సమయం ఇస్తాం, లేకుంటే మేమే చర్యలు తీసుకుంటాము' అని సీజేఐ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఇప్పటిదాకా తీసుకున్న చర్యలు ఏంటని ప్రశ్నించారు. కాగా, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నందువల్ల ఈ వీడియోను తొలగించాలని ట్విటర్, ఇతర సామాజిక మాధ్యమాలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం ఉప్పల ట్రస్ట్.....



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన పల్స రామస్వామి ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న.

తల్లకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ. తన ట్రస్ట్ ద్వారా 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ ఈ కార్యక్రమంలో సల్వాజి అంజయ్య. శేఖర్. కేశమోని సత్తయ్య. సత్తయ్య కొప్పు శేఖర్ పల్స మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు.



**డోర్నకల్ శుభ తెలంగాణ :** అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న బీ ఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి పేదోడి సొంతింటి కోసం బి.ఆర్.ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అసమర్ధ పాలన ను నిలదీయడం కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో బాటసింగారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన కోసం వస్తున్న సందర్భంగా మమ్మల్ని బాటసింగారం వెళ్లకుండా గురువారం పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం పోలీసుల చేత చేయిస్తున్న అక్రమ అరెస్టులు నశించాలని అప్రజాస్వామిక పాలను కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. డోర్నకల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాగేష్ అన్నారు, డోర్నకల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవా నాయక్, బిజెపి పార్టీ మండల గిరిజన మోక్ష అధ్యక్షులు గణేష్ నాయక్, బిజెపి ప్రధాన కార్యదర్శి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షానికి పెంకుటిల్లు గోడ నేలమట్టం.



**శుభ తెలంగాణ :**ఎడతెరిపి లేకుండా వర్షాలు అధికంగా రావడంతో పిల్లలు ఉన్నవారు బయటికి రాలేని పరిస్థితి గూడూరు మండల కేంద్రంలో నెలకొన్నది. మండల కేంద్రంలోని బొడ్రాయి దగ్గరలో ఉన్న ఉదయగిరి.సరస్వతి యొక్క పెంకుటిల్లు గోడ సాయంత్రం 7:30 నిమిషాలకు సిసి రోడ్డుపై కూలి పడిపోయింది. పెంకుటిల్లు మొత్తం కూడా శిథిలావస్థకు చేరుకున్నది. వెంటనే సమాచారం అందుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి బీమా నాయక్ సరస్వతి తో చరవాణిలో మాట్లాడి రెండు రోజుల నుండి భారీ వర్షాలతో ప్రజలందరూ అతలాకుతులమవుతున్నారు. కాబట్టి సురక్షితంగా ఉన్న ఇంట్లో సరస్వతి మీరు ఉండాలని రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు రాబోతున్నాయి. కాబట్టి పూర్తిగా ఇల్లు పరిస్థితి బాగాలేదు కాబట్టి తోటి స్నేహితురాలైన పోలేపాక.రమక్క ఇంట్లో ఉండాలని సరస్వతికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.సరస్వతి కార్యదర్శి బీమా నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నది.

# నర్సింహులపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గండ్రాతి సతీష్




**శుభ తెలంగాణ :**నూతన ఎస్సైగా గండ్రతి సతీష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తోరూర్ స్టేషన్లలో పని చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీక రించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు సంబంధించి ఏదైనా సమా చారం ఉంటే తనకు తెలియజేయాలని ఆయన కోరారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సింహులపేట పోలీస్ స్టేషన్లో పనిచేసిన ఎస్సై మంగీలాల్ సిఐ ప్రమోషన్ పొందాడు.

# చంద్రబాబు రాజకీయాలకు కాలం చెల్లింది..!





40 ఇయర్స్ ఇండస్ట్రీ ఏమైంది? 14 ఏళ్ల ముఖ్యమంత్రి అనుభవం ఏమైందని విశ్లేషిస్తే..విస్తుపోయే నిజం బయటపడింది.

ఏపీలో మళ్లీ జగన్ ప్రభుత్వమే రావాలని ప్రజలు.. వైసీపీదే మళ్లీ గెలుపు అనే ధీమాలో జాతీయ పార్టీలున్నాయి.

ఓటర్లలో ఎలాంటి ప్రభావం చూపని చంద్రబాబుతో తమకు ఒరిగేదేమీ లేనప్పుడు అతన్ని కూటమిలో కలుపుకోవడం వ్యర్థమనే ఆలోచనలో ఉన్నాయి. తన లెక్కలకో తిక్కుందనుకుంటూ ఎన్డీఏ భేటీకి హాజరైన ప్యాకేజీ స్టార్ ను అక్కడా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో జనసైనికులు బిక్కమొహం వేశారు

## ఢిల్లీలో ఎన్డీఏ సమావేశానికి నో ఎంట్రీ

## బెంగళూరులో విపక్షాల ఇండియా సమావేశానికీ నో ఇన్విటేషన్

## తలలు పట్టుకున్న తెలుగు తమ్ముళ్లు

## బాబుతో ఉంటే తమపని

## అయిపోయినట్లేనంటూ విచారం

చంద్రబాబు పనైపోయింది. ఔను బాబు పనైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ మీటింగ్ తో బాబు గుండెల్లో వణుకు మొదలైంది. వయసైపోయిందని పిలవలేదో..ప్రజలు బాబును నమ్మరని పిలువలేదో కూటమికి కూడా వెన్నుపోటు పొడుస్తాడనే భయంతో పిలవలేదోమోగానీ..

ఎన్డీఏ సమావేశానికి చంద్రబాబును దూరం పెట్టేశారు. పోనీ విపక్షాల కూటమి సైతం బెంగళూరుకు బాబును పిలిచిందా అంటే అదీ లేదు.

కూటమి లెక్కలు తప్పు.. ఏపీ గురించి కనీసం ఒక్కటంటే ఒక్క మాట కూడా లేకపోవడంతో పావలా స్టార్ కు దిమ్మ తిరిగి బొమ్మ కనపడింది.రాజకీయ వ్యూహం లేక..జాతీయ మీడియా ముందు పవన్ తన పరువు తానే తీసుకున్నాడు.

ఏపీ ప్రజలు మాత్రం ఫుల్ క్లారిటీతో ఉన్నారు. జగనన్న ఉండగా కూటమిలకే పనికిరాని బాబు.. ఆంధ్రప్రదేశ్ కు మాత్రం ఎందుకు పనికివస్తాడని కుండబద్దలు కొడుతున్నారు. మొత్తానికి బాబుకు రాజకీయాల్లో కాలం చెల్లిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దని కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు సూచించిన చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్.

**శుభ తెలంగాణ :**గత మూడు రోజులుగా ఎడతెరుపు లేకుండ కురుస్తున్న వర్షాన్నికి పలు గ్రామాల్లో చెరువులు.కుంటలు.నిండి పొంగిపొర్లుతున్నాయి.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి.ఉమామహేశ్వర కాలనీ.జైభెరిపార్క్.అపర్ణ ఇతర కాలనీలలోని అక్కడి నాయకులకు మున్సిపాలిటీ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్ తన కార్యాలయం నుండి ఫోన్ ద్వారా అక్కడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు.అవసరం ఐతే తప్ప ప్రజలు బయటకు రావద్దని కాలనీలో ప్రజలకు మున్సిపాలిటీ ప్రజలకు వారు సూచించారు.వర్షాల దృష్ట ప్రభుత్వం స్కూల్ లకు రెండు రోజులు సెలవు ప్రకటించిందని పిల్లలను కూడా వర్షంలో తడవకుడా తగుజాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు వారు సూచించారు. అత్యవసరమైతే తమ కార్యాలయ సిబ్బందికి స్థానికంగా ఉన్న కౌన్సిలర్లతో సమాచారం అందించాని వారు కొరారు.చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ అన్ని వార్డుల కౌన్సిలర్లకు ఫోన్ ద్వారా మట్లాడి కాలనీల వర్షపునీటి నిల్వాలు ఉన్న వాటిని తెలుసుకున్నారు.మున్సిపాలిటీ సిబ్బంది ఎక్కడ కూడా నిలు ఎక్కువ నిల్వ ఉండకుండా వాటివాటి కాలువలను.డ్రైయినేజీ పైపుల ద్వారా నీటిని



పంపించాలని ప్రతి మ్యాన్ హెూల్పై తప్పని సరిగా మూతలు ఉండేలా చూడాలని ఉన్నత కమీషనర్ కి మరియు పారిశుధ్య కార్మికులకు వారు అదేశాలు జారీచేశారు.మరో మూడు రోజులు వర్షం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోని అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రాకుడదని తెలిపారు.చెట్ల కింద ఉండకూడదని అలాగే విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని మున్సిపాలిటీ లో ఎలాంటి అవాచనీయ ఘటనలు జరగకుండా మీ క్షేమమే మాద్యేయంగా తమ మున్సిపాలిటీ సిబ్బంది పని చెస్తున్నారని కొనిడారు.

# సింగూరు ప్రాజెక్టును సందర్శించిన అదనపు కలెక్టర్



**శుభ తెలంగాణ :**మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టును గురువారం పలువురు ఉన్నతాధికారులు సందర్శించారు.

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రాజెక్టును సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్గాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలన్నారు. వారికి ఎటువంటి ఇబ్బంది ఎదురైనా స్థానిక తహసీల్దారు, ఎస్ఐలను సంప్రదించాలని తెలుపాలన్నారు. అవసరమైతే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎమ్ పి ఓ శ్రీకాంత్,డీఈఈ నాగరాజు నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మందమర్రి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా ప్రపంచ చదరంగం డే




జిల్లా అధ్యక్షులు కోట సుధాకర్,లీటిల్ ఫ్లవర్ హై స్కూల్ చైర్మన్ దామెర్ల సిద్దయ్య, బిఆర్ఎస్ అధ్యక్షులు జె. రవీందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంగల తిరుపతి రెడ్డి బి ఆర్ఎస్ టౌన్ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్, పి ఈ టి కుమార్, సుజన్, తదితరులు పాల్గొన్నారు.

**శుభ తెలంగాణ :**:స్థానిక మందమర్రి బురుదగూడెం లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నందు ప్రపంచ చదరంగం రోజు సందర్భంగా మాంచెరియల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుచున్న,ఆదిలాబాద్ ఉమ్మడి చెస్ పోటీలకు ముఖ్య అతిధిగా మంచిర్యాల్ జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఓదెలు చదరంగం పట్ల పిల్లలు అలవార్చు కోవాలని, ఈ క్రీడా జీవితం లో ఒక భాగంగా ఎంచుకోవాలి అని కొనియాడారు. అనంతరం ఈ చెస్ పోటీలు ప్రారంబి%శీ%చారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి. సిరాజ్ ఉర్ రహమాన్, వైస్ ప్రెసిడెంట్ వజీర్ సుల్తాన్, ఆసిఫాబాద్




# ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ కామగాని శ్యామ్ తండ్రిగారి అంత్యక్రియలో పాల్గొన్న మంత్రి, జర్నలిస్టులు






**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా. తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో. తొర్రూరు పెద్దవంగర మండలాల. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్. కామగాని శ్యాం కుమార్. తండ్రి గారు హార్ట్ స్ట్రోక్ తో మరణించిన కామగాని సోమయ్య గౌడ్ అంత్యక్రియలో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మరియు ప్రజా ప్రతినిధులు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.....

# నీటిలో మునిగిన లింగంపల్లి అండర్ బ్రిడ్జ్




**శుభ తెలంగాణ :** సహాయక చర్యలు లేక ప్రయాణికుల ఇక్కట్లులి గచ్చిబౌలి ఇంద్రానగర్ లో ఇళ్లలోకి వరద నీరు వర్షాకాలం రాకముందే తీసుకోవాల్సిన చర్యలు వర్షాలు పడుతున్నా చర్యలు శూన్యం ముంపుకు గురవుతున్న కాలనీలు,బస్తీలు – చోద్యం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు విశ్వ నగరం ఏమోగానీ విషాద నగరంగా మార్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ గత రెండు రోజులుగా పడుతున్న వర్షాలకు మునిగిపోయిన లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి ను, ఇందిరా నగర్ కాలనీ లో బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వర్షాలు పడిన ప్రతిసారీ లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటిలో మునగడం జనాల రాకపోకలకు ఇబ్బంది కలగడం షరా మామూలు అయిపోయిందని తెలుపుతూ.

గడిచిన తొమ్మిది ఏళ్లలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాకపోకలకు ఇబ్బంది లేకుండా మరమ్మత్తు చర్యలు చేపట్టకుండా నియోజకవర్గంలో చెరువులు, నాళాలు కుంటలు ఎక్కడకక్కడ కబ్జాకు గురై తేలికపాటి వర్షానికే కాలనీలోకి నీరు వచ్చేసి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా నాలాలపై దృష్టి సాధించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, ఎల్లేష్, రమేష్, జగదీష్, శ్రీకాంత్ యాదవ్, నరసింహ, మఖన్ సింగ్ ,రమేష్ రెడ్డి, కరణ్ గౌడ్, అఖిల్, బాలరాజ్ మొదలవారు ఉన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ఆందోళన...




- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి వినతిపత్రం సిఐటియు నాయకులు.....
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా ..
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి...

**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 06 నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మె జరుగుతుంది. 15 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో గురువారం ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్మెట్ మండలాలలోని గ్రామపంచాయతీ కార్మికులు అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో పరిశుభ్రంగా ఉన్నాయంటే కారణం గ్రామపంచాయతీ కార్మికులనని గుర్తు చేశారు. సమ్మె చేయడం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత కుంటుపడిందని ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని మీ సమస్యలు పరిష్కరించే విధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గారపాడు మాట్లాడుతూ సమ్మె ప్రారంభమై 15 రోజులు అవుతుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మిట్ చేసి, వేతనాలు పెంచాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలలో సేవ చేస్తున్న సిబ్బందికి తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000/- వేతనం చెల్లించాలి. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారం, పండగ సెలవులు, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని వారు తెలిపారు. అర్హులైన గ్రామపంచాయతీ కార్మికులకు 60 గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి

సమ్మెను విరమించే విధంగా చర్చలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అబ్దుల్లాపూర్మెట్ మండల కన్వీనర్ నర్సింహ, ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ బుగ్గరాములు, మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, యాచారం మండల కన్వీనర్ చందు నాయక్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి దేవదాసు, యాదయ్య, సత్తి రెడ్డి, భాస్కర్, ఖాజా పాషా, జంగయ్య, రవి, శంకరయ్య, మాదేవి, నరేందర్, జగన్, పరమేష్, లింగం, అంజయ్య, యాదమ్మ, పుశయ్య, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

## జుజుర్ తండాలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ఘన స్వాగతం.



**డోర్నకల్ శుభ తెలంగాణ :**కురవి మండలంలోని వివిధ గ్రామాల పర్యటనలో భాగంగా కార్యకర్తలు ప్రజలు ఆటపాటలతో కోలాటాలతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు తండాలలోని పర్యటించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెగావత్ తండా,సునార్ తండా, తండాకు కొత్తగా గ్రామపంచాయతీ చేస్తా అని. జుజుర్ తండా తండకు సపరేట్గా గ్రామపంచాయతీ చేస్తానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ హామీ ఇచ్చారు తండాలోని రోడ్డు ఇరుపక్కల సైట్ కాలువ నిర్మాణం త్వరలో చేయాలని అన్నారు గృహ లక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరిస్తూ ప్రభుత్వం నుండి అధిక నిధులు రాబట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నానని వివరించారు వచ్చే ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి ఎంపీపీ గూగులోత్ పద్మావతి రవి నాయక్, కురవి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాము నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, బానోత్ శ్రీరామ్, శరత్, రమేష్ విజయ్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలు కూరుస్తున్నాయి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవలి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నట్వ గిరిధర్



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల ప్రజలకు ఈరోజు రేపు కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలవలను దాటేందుకు ఎవరు ప్రయత్నించవద్దు.

పొలాల్లోకి వెళ్లే రైతులు విద్యుత్ స్తంభలు మరియు బోరు మోటార్ల దగ్గర్లోకి వెళ్ళవద్దు.

గ్రామాల్లో కూడా వీధుల్లో ఉన్న తడిసిన విద్యుత్ స్తంభాలు దగ్గర్లోకి వెళ్ళటం, వాటిని అంటుకోవటం చేయరాదు. ఇళ్ల వద్ద దుస్తుల ఆరేసేవారు కరెంట్ తీగలను, టీవీ కేబుల్ వైర్లను అంటుకోరాదు.

చిన్నారులను ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వకుడదు.

ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రాకుండా ఉండాలి.

అత్యవసర సమయాల్లో బయటికి వెళ్ళండి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ఇళ్ల సమాచారాన్ని వెంటనే అప్రమత్తమై అధికారులకు సమాచారం ఇవ్వాలి.

వ్యాధులు బారిన పడినవారు వైద్య సిబ్బంది సమాచారము ఇచ్చి వారి సేవలను పొందాలి.

## హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హౌజ్ అరెస్ట్..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా, నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా పేద ప్రజలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి అబ్దుల్లాపూర్మెట్, బాట సింగారం ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించేందుకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఆ యొక్క కార్యక్రమానికి వెళ్లకుండా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని తెల్లవారుజామున 4.00 కు పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికార బలంతో పోలీసులను అడ్డుపెట్టుకొని భారతీయ జనతా పార్టీ పేద ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డుకుంటు, రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన కొనసాగుతుందని, త్వరలోనే రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గర పడ్డాయని వారు తెలిపారు.ం

## జోరు వానలో ఇంటింటి ప్రచారం



**శుభ తెలంగాణ :**ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని తాడ్దాన్ పల్లి గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష ఇంటింటి ప్రచారం నిర్వహించారు.జోరు వానలో సైతం ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఎవరు అదర్యపడోద్ధని ప్రజలకు ధీమానిచ్చారు.ప్రస్తుత పాలనలో కబ్జాలు తప్పా అందోల్ నియోజక వర్గానీకు ఓరగా బెట్టింది ఏమి లేదని వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెప్తారని ఆమె ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నత్తి దశరథ్,మౌలానా,గణేష్, శకీర్,అబెద్, ఫిరోజ్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజీవిల్లో ఇరుక్కుని డ్రైవర్ మృతి



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ట్రాక్టర్ కేజీవిల్ లో ఇరుక్కుని చాకలి శ్రీనివాస్ (26) మృతి చెందాడు వర్షాకాలం కావడం వలన రైతులందరూ పంటలు పెట్టుకోవడానికి వరి నాట్లు వేయడానికి పొలాలను సిద్ధంగా ఉంచుతున్నారు అలాగే కొందరు వరి నాట్లు వేస్తున్నారు వరి నాట్లు వేయడానికి కేజువల్ డాక్టర్ చెరువు కట్టపై నుండి వస్తుండగా చెరువు కట్ట నుండి కిందికు వెళ్లిపోయింది ఈ ఘటనలో శ్రీనివాస్ ట్రాక్టర్ కేజీలలో ఇరుక్కుని మృతి చెందాడు

# తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

బిజెవై ఎమ్ దేవరకొండ నియోజకవర్గ కో కన్వీనర్ గొడ్డటి మధు యాదవ్



**శుభ తెలంగాణ :**చింతపల్లి కేంద్రమంత్రి వర్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి గారి అరెస్ట్ ను ఖండిస్తూ ఒక ప్రకటనలో బిజెవై ఎమ్ దేవరకొండ నియోజకవర్గ కో కన్వీనర్ గొడ్డటి మధు యాదవ్ ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించినటువంటి డబుల్ బెడ్రూమ్ ఇండ్లపై బీజేపి పోరుబాట

పేదోడి సొంతింటి కళ కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ పాలన ను నిలదీయడం కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి గారి నేతృత్వంలో బాటసింగారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల క్షేత్ర స్థాయి పరిశీలన కోసం వస్తున్న సందర్భంగా బాటసింగారంలో కేసీఆర్ నాటకాలు బయట పడతాయని బిఆర్ఎస్ ప్రభుత్వం బటసింగారం వెళ్లకుండా బిజెపి%ం% బీజేవైఎం నాయకులను కార్యకర్తలను ఎక్కడిక్కడ తెల్లవారుజామున నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసుల చేత చేయిస్తున్న ఈ అక్రమ అరెస్టులు నశించాలి

## యండమూరి మోటివేషన్ స్పీకర్ ఇన్ఫాక్ట్ ఫౌండర్ చేతుల మీదుగా ఎల్ఐసి ఎక్సలెన్స్ అవార్డు అందజేత

దాసరి యాకన్న కు ఎల్ఐసి ఎక్సలెన్స్ అవార్డు అందజేస్తున్న దృశ్యం



**శుభ తెలంగాణ :** భారతీయ జీవిత భీమా సంస్థ ఎల్ఐసి వ్యాపార రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు నెల్లికుదురు మండలంలో నివాసముంటున్న దాసరి యాకన్న ఎల్ఐసి సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. సికింద్రాబాద్ హోటల్ మినర్వా గ్రాండ్ లో జరిపిన సమావేశంలో... ప్రముఖ రచయిత సినీ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్, మోటివేషన్ స్పీకర్ ఇన్ఫార్జ్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు, చేతుల మీదుగా అవార్డును దాసరి యాకన్న, అను నేను అందుకున్నాను. ఈ సందర్భంగా దాసరి యాకన్న, మాట్లాడుతూ... ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న నా పనిని గుర్తించి నాకు అవార్డు ఇచ్చినందుకు ఇన్ఫాక్ట్ ఫౌండేషన్ వారికి అలాగే తన వ్యాపార అభివృద్ధికి సహకరించిన నా తోటి ఉద్యోగులకు కస్టమర్ దేవుళ్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

## కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి బాసటగా నిలిచిన మంత్రి వేముల

### మెరుగైన వైద్య చికిత్స కోసం 3 లక్షల ఎల్వోసి అందజేసిన మంత్రి



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ కేంద్రం ఎస్.సి వాడ కు చెందిన చిన్నారి సంజన కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది.స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన వైద్య చికిత్స కొరకు 3 లక్షల రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి...ఎల్ఓసి కాపీ ని కుటుంబ సభ్యులకు మంత్రి గురువారం నాడు హైదరాబాద్ లో అందజేశారు. చిన్నారికి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందేలా చూడాలని మంత్రి హాస్పిటల్ వారిని,చిన్నారికి అందుతున్న చికిత్స గురించి నిమ్స్ హాస్పిటల్ వారితో సమన్వయం చేసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని అదేశించారు.నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు 3లక్షల రూపాయల ఎల్వోసి మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత చిన్నారి సంజన తండ్రి రాములు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## పోలింగ్ బూత్,ఓటర్ నమోదు పై శిక్షణ తరగతులు.




**శుభ తెలంగాణ :**వచ్చే ఎన్నికలలో తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో ఓటు హక్కుకు కావలసిన ఫారమును ఓటర్లు ఎలా నమోదు, తొలగింపు, సవరణలు ఎలా దరఖాస్తు ఎలా చేసుకోవాలో మరియు పోలింగ్ బూతుల ప్రక్రియ గురించి గూడూరు మండలంలోని వడ్డెర గూడెం రైతు వేదికలో ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులలో ఎంపీడీవో రోజా రాణి, ఎమ్మార్వో అశోక్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ నమోదు కొరకు 6వ ఫారం, తొలగింపుకు 7వ ఫారం, సవరణలు 8వ ఫారం తీసుకొని ఓటర్లు నమోదు చేసుకోవాలని ముందు రోజులలో రాబోయే రోజులలో ఎన్నికల లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శిలు భీమా నాయక్, రమేష్ ,వీఆర్ఏ జంకిలాల్, బూతు లెవల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, బిఎల్ఓస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ కు అభినందనల వెల్లువ



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నూతన మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ సాగర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు బర్ల మంగా జగదీశ్వర్, నీలం శ్వేతా బాలు, శాలువతో సత్కరించడం జరిగింది. పలువురు నూతన మున్సిపల్ కమిషనర్ కు , అధికారులు మున్సిపల్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది అభినందనలు తెలిపారు

## గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

- ప్రగతిశీల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి
- తోటకూరి సతీష్

**టేకులపల్లి శుభ తెలంగాణ :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పారిశుద్ధ్యం లోపించి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రజల అవస్థలు పడాల్సి వస్తుందని కావున తక్షణమే సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు ప్రభుత్వం , వైద్యశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్లు కూడా సమ్మెలో పాల్గొంటున్నారు కాబట్టి ఎక్కడి చెత్త అక్కడే ఉండడంవల్ల వివిధ బారిన పడే అవకాశం ఉందని తెలిపారు

## గాజులరామారం లోతట్టు ప్రాంతాలను జిహెచ్ఎంసి మాన్సూన్ టీమ్లతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్.



**శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంగాజుల రామారం డివిజన్ ప్రాంతంలో మహాదేవపురం కైలాస్ హిల్స్ లో లోతట్టు ప్రాంతాలను జి హెచ్ ఎం సి మాన్సూన్ టీమ్లతో కలిసి పరిశీలించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, జగదీష్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అతి భారీ వర్షాలు వాతావరణ శాఖ సూచనలు హెచ్చరిక

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సూచనలు




**శుభ తెలంగాణ :** వాతావరణ శాఖ వారు జిల్లాలో నేడు మరియు రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నాయని తెలిపినందున శ్రీయుత జిల్లా కలెక్టర్ గారు అన్ని తహసిల్దార్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ ని (24) గంటలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. అందుకు అనుగుణంగా తహసిల్దార్ కార్యాలయం పెద్దవంగర లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. కావున పెద్దవంగర మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఏమైనా సమస్యలున్నచో వెంటనే 6309030288 నెంబర్ కు సమాచారము ఇవ్వవలసినదిగా శ్రీయుత తహసిల్దార్ పెద్ద వంగర గారు కోరినారు .

## అబ్దుల్లాపూర్మెట్ లో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్...



**అబ్దుల్లాపూర్మెట్,శుభ తెలంగాణ :** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పిలుపు మేరకు బాటసింగారంలోని డబల్ బెడ్ రూమ్ లను సందర్శించకుండా ముందస్తు అరెస్టులో భాగంగా అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిజెపి సీనియర్ నాయకులను తెల్లవారుజామున అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు ముందస్తు అరెస్టులో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు విష్ణు గౌడ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా పాపయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ యశోద జంగయ్య గౌడ్, సీనియర్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

## భద్రాచల గోదావరిలో వరద ఉధృతి

- భయంతో బ్రతకడమేనా?
- శాశ్వత పరిష్కారం లేదా
- తెలంగాణ రక్షణ సమితి అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**భద్రాచలం శుభ తెలంగాణ ::** భద్రాచల గోదావరి ఉధృతి కారణంగా మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినారు. భద్రాచల ప్రజలు భయంతో బ్రతకడమేనా? పోయినసారి వరదలు వచ్చినప్పుడు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 1000 కోట్ల రూపాయల సహాయం ప్రకటించారు. ముంపు బాధితులకు గృహాలు కట్టిస్తామని హామీ ఇచ్చారు. అవి జరిగినవా?

కరకట్ట ఎత్తు ఎందుకు పెంచరు?

కలకట్ట పొడవుఎందుకు పెంచరు. ముంపు విషయమై పక్క రాష్ట్రమైన ఏపీతో ఎందుకు మాట్లాడరు? పోలవరం ప్రాజెక్టు కూడా ఈ ముంపుకు ఒక కారణం కదా! దాని విషయమై ఎందుకు మాట్లాడరు?

భద్రాచల ఆలయ అభివృద్ధికి 100 కోట్లు ఇస్తామని చెప్పారు అది జరిగినదా?

వరద ప్రాంతాల్లో నష్టపోయిన వారికి ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఏమీ ఇవ్వలేదు

# ప్రజల ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### తుంగతుర్తి శాసనసభ్యులు డా ' గదారి కిషోర్ కుమార్



**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రెడ్డిగూడెం తో పాటు మద్దిరాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం 40 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతి పల్లెల్లో పల్లె దవఖానాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నియోజకవర్గంలో 100 పడకల ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్ ఏ రజాక్. జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్ రావు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్దన్ రెడ్డి తాసిల్దారు అమీన్ సింగ్, ఎంపీడీఓ సరోజినీ,జిల్లా నాయకులు నల్లని శ్రీనివాస్ రావు,గ్రామ సర్పంచులు ఎస్ ఏ ఇంతియాజ్ కాతున్ రజాక్, ఉపేందర్,ఎంపీటీసీ నాగేలి శ్రీలత శ్రావణ్ కుమార్, శిరం శెట్టి వెంకన్న, సూరినేని నరసింహారావు,మండల ఉప అధ్యక్షులు బెడద వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు యాకయ్య,మధుసూదన్,రైతు బంధు కోఆర్డినేటర్ ప్రతాప్,మాజీ సర్పంచ్ దగ్గుల పూలమ్మ /వెంకన్న, చాపల వెంకన్న,సందీప్, పెద్ది శ్రీను, బరప్పటి అంజయ్య, నాగరాజు, అరుణ్, రవి, మహేష్ పాల బిందెల శ్రీనివాస్ వలపు రమేష్, నరేష్, ఆశ వర్కర్లు,అంగన్వాడి టీచర్లు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రమాణ స్వీకరణ కార్యక్రమం లో - కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**శుభ తెలంగాణ :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా దివంగత ఉద్యమ గాయకుడు వేద సాయిచంద్ గారి సతీమణి వేద రజినిగారు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ జైపాల్ యాదవ్ గారు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలపటం జరిగినదిఅనంతరం సాయిచంద్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు

## గిడ్డంగులచెర్మన్ ప్రమాణస్వీకరణ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణ రెడ్డి



**శుభ తెలంగాణ :** కీర్తిశేషులు కవి గాయకుడు సాయిచంద్ గారి భార్య రజిని గిడ్డంగుల చైర్మన్ ప్రమాణ స్వీకరణ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి గారు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మంత్రులు హరీష్ రావ్ గారు, నిరంజన్ రెడ్డి గారు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా కార్పోరేషన్ చైర్మన్లు హాజరైనారు. తదుపరి తమ నివాసంలో లబ్దిదారులకు %జవీ% సహాయనిధి చెక్కులు అందించారు. అవురుపల్లి %=%. చందన 38,000/-, ముర్తూజపల్లి %ఎ%. రవి 17,000/- మరియు తలకొండపల్లి %వా%. సాయులు 56,000/-

## ఎమ్మెల్యే ప్రతేక చోరువతో కు మరమ్మతులు



స్థానిక ఎమ్మెల్యే మాణికరావు కు వినవించారు

**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలపరిది లోని మేధాపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే ప్రతేక చోరువతోబుధవారం మరమ్మతులు చేయడం జరిగింది ఎంపిటీసీ విజేందర్ రెడ్డి తెలిపారు వర్షనికి రోడ్డు గుంతలమయంగా మరి ఆధ్వణంగా తయారయి రాకపోకలకు ఇబందిగా మారిందని దీంతో మేధాపల్లి, ఇద్దులపల్లి గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు సోషల్ మీడియా వేదికగా

## కాంగ్రెస్ గూటికి ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్



**శుభ తెలంగాణ :** ఢిల్లీలోని ఏఐసిసి అధ్యక్ష అధికారిక నివాసంలో గురువారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, మల్లు రవి,షబ్బీర్ అలీ, జుక్కల్ గంగారాం మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్ అనుచరులు పాల్గొన్నారు.

## చాలితీవ్రతతో చలి కపుకుంటున్న యువకులు



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** హైదరాబాద్ శివారు ప్రాంతం అబ్దుల్లాపూర్మెట్ లో గత మూడు, నాలుగు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకి చలి తీవ్రత పెరగడంతో సరదాగా చలి మంటలు కాపుకుంటున్న యువకులు.

## బదిలీపై వెళ్తున్న అధికారిని సన్మానించిన

గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి



**శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో రెవిన్యూ డివిజన్ అధికారిగా ప్రజలకు ఉత్తమ సేవలందించి బదిలీ పై హన్మకొండ కు వెళ్తున్న ఆర్ డి ఓ ఎల్. రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి తమ గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు తెలిపిన పెద్దవంగర గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి.

## సింగరేణి సి ఎస్ అర్ నిధులు మండల హెడ్ క్వార్టర్ లో సైడ్ డ్రైనేజీ నిర్మించాలి

**శుభ తెలంగాణ :** సింగరేణి సి ఎస్ అర్ నిధులు మండల హెడ్ క్వార్టర్ లో సైడ్ డ్రైనేజీ నిర్మించాలని ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్ర బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం లో ఏటూ వంటి అభివృద్ధి కి నోచుకొనలేదని, టేకులపల్లి మండలం నుండి అనేక కనిజ వనరులు తరలిస్తున్న సింగరేణి అభివృద్ధి కి మాత్రం శూన్యం అని అన్నారు. టేకులపల్లి మండల హెడ్ క్వార్టర్ లో సైడ్ డ్రైనేజీ లేకపోవడం వర్ష కాలం కారణంగా నీళు ు ఇంట్లోకి రావడం స్థానిక ప్రజలకు ఇబ్బంది గా మారింది . పాలకులు పట్టించుకోవడం లేదని, సింగరేణి అధికారులు పట్టించుకోవాలి అని ,సింగరేణి నిధుల నుండి తక్షణమే డ్రైనేజీ పనులు ప్రారంభించాలని అధికారులకు విన్నవించారు . ఈ కార్యక్రమంలో నాగేంద్ర, రాంబాబు ,చంటి ,అఖిల్ , రాందాస్ కిషోర్ అనిల్ ,గణేష్ లు పాల్గొన్నారు

# రైతు వ్యతిరేక వివాదాస్పద వ్యాఖ్యలపై కొనసాగుతున్న నిరసనలు

**శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో బాల్కొండ మండలంలోని వన్నెల్ (బి) రైతు వేదిక భవనంలో క్లస్టర్ పరిధిలోని చిట్టాపూర్,శ్రీరాంపూర్ రెండు గ్రామాల రైతులతో గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్,రైతు బంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,మండల నాయకులు మాట్లాడుతూ ఉచిత విద్యుత్తుపై పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యవసాయానికి 3 గంటలే సరిపోతుంది అని రైతు వ్యతిరేక వివాదాస్పద వ్యాఖ్యలపై రైతుల్లో చర్చ జరుగాలనే ఉద్యేశంతో రైతువేధికల నందు ఈనెల 17 నుండి 27 వరకు రైతు సమావేశాలు జరుగుతాన్నాయని నాల్గవ రోజు చిట్టాపూర్,శ్రీరాంపూర్ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలోనే వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అందుతుందని వారు తెలిపారు.రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు.ఆయన రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,సర్పంచ్లు చాట్లపల్లి వనజ-గోవర్ధన్ గౌడ్,మంథని చిన్నయ్య,నాగులపల్లి భూదేవి-కిషన్,ఎంపీటీసీ సభ్యులు సనుగుల కవిత-శ్యామ్ సుందర్,రైతు బంధు గ్రామ కో ఆర్డినేటర్లు,అలుక శ్రీనివాస్ గౌడ్,పన్నాల గంగారెడ్డి,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్కురి భూమేశ్వర్,సొసైటీ డైరెక్టర్ చిన్నోళ్ల ధమ్మన్న,గ్రామ శాఖ అధ్యక్షులు న్యావానంది సాయన్న,పెద్ది గంగాధర్,కోటగిరి శ్రీకాంత్ చారి,ఉపసర్పంచి పెద్ది గంగాధర్,మాజీ సర్పంచ్ తలారి గంగాధర్,మండల నాయకులు గడ్డం మహేష్,పులింటి సుదర్శన్,దుదాటి సూర్య ప్రకాష్,రాజేందర్,దాసరి సురేష్,నాగులపల్లి సుభాష్,మగ్గిడి రాయదాసు,బక్కురి రాజేశ్వర్,బొడ్డు సురేష్,అదేలి వినోద్,కృష్ణమూర్తి,కండక్టర్ భూమేశ్వర్,చిట్టాపూర్,రాజలింగం రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం ఉప్పల ట్రస్ట్.....



**శుభ తెలంగాణ :**కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన పల్స రామస్వామి ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న.

తల్లకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ. తన ట్రస్ట్ ద్వారా 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ ఈ కార్యక్రమంలో సల్వాజి అంజయ్య. శేఖర్. కేశమోని సత్తయ్య. సత్తయ్య కొప్పు శేఖర్ పల్స మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉండే నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడు

- టీపిసిసి కార్యదర్శి,పిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి
- మానవత్వంతో పేదలకు అండగా నిలుస్తున్న రామన్న
- మృతి చెందిన కుటుంబానికి 10వేల ఆర్థిక సాయం అందివేత
- ఎమ్మెల్యేతో సాధ్యం కానిది రామన్నతో సాధ్యం
- హాస్పిటల్ ఖర్చులు 90వేల రూపాయలలో 60వేలు మాఫీ చేసిన ఘనత రామన్నదే

**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**పేదలకు అనేకమైన సేవా కార్యక్రమలతో సేవ చేయడంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చెరుగని ముద్ర వేసుకున్న టీపిసిసి కార్యదర్శి, పిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆపద్బాందవుడిగా ఆపదంటు వచ్చిన వారికి చిన్న పెద్ద, కుల మత వర్గ బేధాలు లేకుండా, ఇరవైనాలుగుగంటలు అందుబాటులో ఉంటూ ఎండకు, వానకు, చలికి లెక్కచేయకుండా నేనున్నానని ఆదుకుంటున్న పేదల పెన్నిటి మన ఆప్తుడు దండెం రాంరెడ్డి.మంచాల మండలం తాళ్ళపల్లిగూడ గ్రామానికి చెందిన పొలమోని సత్తయ్య ముదిరాజ్ బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా జూలై 10న హస్తినపురంలోని వెల్నెస్ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. హాస్పిటల్ బిల్లు 90,000/- కావడంతో వారి కుటుంబ పరిస్థితి రికార్డ్ అయితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో అలాంటి పరిస్థితి ఉన్న అప్పు,సొప్పు చేసి 30,000/- కట్టడం జరిగింది. మిగతా బిల్లు 60,000/- కట్టలేని పరిస్థితిలో ఆపదలో ఉండే వారిని ఆదుకుంటాడని ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ, టీపీసీసీ కార్యదర్శి,పిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి వెంటనే సంప్రదించగా మానవతాదృక్పథంతో రాంరెడ్డి హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి వెంటనే 60 వేల రూపాయల హాస్పిటల్ బిల్లును మొత్తం మాఫీ చేయించడం జరిగింది.అయితే ఇది ఇలా ఉండగా ఆరు రోజుల క్రితం కుటుంబ సభ్యులు సత్తయ్య ముదిరాజ్ ని ప్రైవేట్ హాస్పిటల్ నుంచి ఉస్మానియా హాస్పిటల్ కు తీసుక వెళ్లారు. అక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటూ బుధవారం సాయంత్రం సత్తయ్య మరణించడం జరిగింది. మరణించిన విషయాన్ని తెలుసుకొని గురువారం సత్తయ్య స్వగ్రామం తాళ్లపల్లి గూడా కి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో దండెం రాంరెడ్డి నివాళు లర్పించారు.అదేవిధంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం కుటుంబానికి ఎటువంటి అవసరాలు ఉన్న ఆపద ఉన్న అండదండగా ఉంటానని ధైర్యం చెప్పడం జరిగింది.కార్యక్రమంలో చిత్తాపురం మాజీ సర్పంచ్ సత్తయ్య, స్థానిక ఎంపీటీసీ పేసరగాయల సుకన్య శేకర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండాల రమేష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంతోష్ గౌడ్,కాస గణేష్, పొలమోని ముత్తయ్య,విలేకరుడు జలమోని శ్రీను,పాలకుర్ల ఐలేష్ గౌడ్,కిషన్,ఏర్పుల మహేందర్,ఏర్పుల శ్రీను,వినుకుంట్ల సంతోష్ గౌడ్,పొలమోని వెంకటేష్,జలమోని వెంకటేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సౌండ్ శ్రీను, ఉసిగారి మధు,రామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా ఎవ్వరు అధైర్య పడొద్దు...

- అధికారులు, కార్యకర్తలు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం..
- ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..




**శుభ తెలంగాణ :**అత్యధిక వర్షపాతం ఉండడం వలన ప్రజలందరూ కూడా ఇంటి వద్దనే ఉండి అలాగే అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. గతంలో జరిగినటువంటి వరదల వల్ల ప్రభుత్వం తీసుకున్న చర్యల భాగంగా ఎస్.ఎన్.డి.పి కాలువల నిర్మాణాలు చేపట్టి వరద నివారణ చర్యలు తీసుకున్న క్రమంలో నాడు జరిగిన అనర్థం నేడు జరగకుండా చర్యలు తీసుకున్నందుకు ముంపు ప్రాంతాల ప్రజలకి ఉపశమనం కలుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. దానిలో భాగంగా గురువారం నాగోల్ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ, మమత నగర్, నాగోల్ ఓల్డ్ విలేజ్ నందు జరుగుతున్న ఎస్.ఎన్.డి.పి పనులను అధికారులు, కాంట్రాక్టర్ లచే కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానికులు తమ మంచినీటి సరఫరా వ్యవస్థ ధ్వంసం కావడం జరిగింది. కావున వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

## పేదల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యం




- బీఆర్ఎస్ పార్టీపై పూర్తి భరోసాతో పార్టీలో చేరికలు
- తుంగతుర్తి శాసనసభ్యులు డా 'గదారి కిషోర్ కుమార్

**శుభ తెలంగాణ :** సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని కెసిఆర్ ముందుచూపు అభివృద్ధి పథకాలు ప్రణాళికలు దేశంలో ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని తుంగతుర్తి శాసనసభ్యులు గదారి కిషోర్ కుమార్ అన్నారు.గురువారం మద్దిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు సభ్యులు మారోజు స్వప్న, రామ్ బ్రహ్మాచారి, అప్పి రెడ్డి సురేష్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు గదారి కిషోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గదారి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతున్నారని పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి గుండెల్లో సీఎం కేసీఆర్ ఉంటారని అన్నారు.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పల కాపాడుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, గూడ మల్లారెడ్డి, వడ్డాణం మధుసూదన్, వల్లపు రమేష్ యాదవ్, నరేష్ యాదవ్, పాల బిందెల శీను, నర్సయ్య,బాబు రావు బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## కార్మిక గర్జనను జయప్రదం చేయండి




**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో గురువారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్మిక గర్జనను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ సందర్భంగా తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర కార్యదర్శి యం. ముత్తన్న మాట్లాడుతూ బీడీ కార్మికుల కొరకు కేసిఆర్ ప్రభుత్వం జీవన భృతి ఇస్తానని హామీ ఇచ్చి బీడీ కార్మికులకు 40 శాతం మాత్రమే జీవన భృతి ఇచ్చి మిగతా 60 శాతం మంది బీడీ కార్మికులకు ఇప్పటివరకు జీవన భృతి ఇవ్వకపోవడం విచారకర్ణ కేసీఆర్ ఎన్నికలకు ముందు బీడీ పరిశ్రమలో పనిచేస్తున్నట్టు వారికి బీడీలు చుట్టే కార్మికులకు ప్యాకింగ్ కార్మికుల చాటన్ కార్మికుల, బీడీ కమిషన్ దారులకు , బీడీ పర్మంలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన కార్మికులకు ఇప్పటికైనా జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది , బీడీ కార్మికులకు పీఎఫ్ పెన్షన్ అతి తక్కువ ఇవ్వడం వలన వారి జీవన ఉపాధి గడవకపోవడం చాలా బాధాకరం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వచ్చిన హామీలను తర్వాత వారు చెప్పినటువంటి హామీలను నెరవేర్చకపోవడం సోషనీయమని అన్నారు వివిధ రంగాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ లు కానీ కస్తూర్బా కార్మికులను గాని మధ్యాహ్న భోజన కార్మికులు గాని ఇతర ఇతర సమస్యల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ వీరందరికీ పర్మెంటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ కనీస వేతనాల చట్టాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి వాటి అన్నిటిని తుంగలో తొక్కేసి వారికి ఇష్టం వచ్చిన పద్ధతుల్ని పరిపాలన కొనసాగించడం చాలా బాధాకరం వాటి అమలు కోసం ఆగస్టు 4 2023న హైదరాబాదులోని ఇందిరాపార్క్ లో కార్మిక గర్జన ధర్నాను జయప్రదం చేయాలని వివిధ పరిశ్రమలలోపనిచేస్తున్న కార్మికులు వేలాది మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) జిల్లా నాయకులు జి.అరవింద్, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా నాయకులు కే.రాజేశ్వర్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మనోజ్ ,బీడీ వర్కర్స్ శంకర్, రాము, ఎండి ఫయాజ్ ,శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, వినోద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం ఎస్ ఐ ఉపేందర్




**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం: ..జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బయ్యారం ఏజెన్సీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బయ్యారం ఎస్సై ఉపేందర్ అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రవహించే వాగులు, ఏరులు చెరువులు నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు వెళ్లకుండా ఉండాలి. రహదారులపై ప్రవహించే నీటి ప్రవాహాన్ని ప్రాయాణికులు దాటకూడదు. అదేవిధంగా బయ్యారం పెద్ద చెరువు సందర్శనకు ఎవరు వెళ్లకూడదు. ఏజెన్సీ గ్రామాల్లోని గుట్టల్లో ఉన్న జలపాతాల వద్దకు వెళ్లకూడదు. వర్షాకాలం లో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ప్రసరించే అవకాశం ఉన్నందున వాటి పట్ల జాగ్రత్త వహించాలి, చిన్నపిల్లలను వాటి వద్దకు పోకుండా చూడాలి.గ్రామస్థులు ఎవరూ కూడా చెరువులు వద్దకు చేపలు పట్టేందుకు వెళ్లకూడదు. మొట్ల తిమ్మాపురం వెళ్లే దారిలోని వాగు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేధించడమైనది. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వారిని సంప్రదించాలని ఎస్సై కోరారు




Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com